

## చరిత్రలో నిలిచేలా జగన్ పాలన..

శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

05




## దంత సంరక్షణ చాలా అవసరం..

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబికా దేవి

05

17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 21 మార్చి 2024 | పేజీలు 9

# సందులో సడేమియా
## రాప్తాడులో భో "వేషాలు!!

- వైసిపి ముసుగులో నిబంధనలకు విరుద్ధంగా రియల్ వ్యాపారాలు
- ఎన్నికల కోడ్‌తో ఉన్నత అధికారులు బిజీబిజీ
- ఇదే మంచి అవకాశంగా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న రియల్ వ్యాపారాలు
- అహుడా, పంచాయతీ అనుమతులకు తిలోదకాలు
- ఇది రాప్తాడులో సర్వేనెంబర్ 29 ఉదంతం..

04



అది ఏదైనా సరే ఒక భూమిని ప్లాట్లుగా విభజించి క్రయ, విక్రయాలు జరపాలన్న ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా స్థానిక పంచాయతీ అనుమతి పొందిన తర్వాత అహుడా అనుమతి తప్పనిసరి. ఆయా శాఖలకు పన్ను రూపేణా చెల్లించాల్సింది చెల్లించి, ప్రజా ప్రయోజనార్థం వదలాల్సిన మిగులు భూమి, మొత్తం భూమిలో 14% వదలకుండా దాదాపు 6 ఎకరాల్లో భూ "వ్యాపారం చేస్తున్న సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది..

n అనంతపురం, మేజర్ న్యూస్ -

**మరిన్ని వివరాలను పరిశీలిస్తే...**

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం రూరల్ పరిధిలోని కక్కలపల్లి పొలం సర్వేనెంబర్ 29 లో కొందరు వైసీపీ పార్టీ ముసుగులో మొత్తం 6.90 ఎకరాల్లో భూమిని చదును చేసి ప్లాట్లుగా మార్చి క్రయవిక్రయాలు జరుగుతున్నారు.




డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లలో

## ఏర్పాట్లు త్వరగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం. గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్‌లలో ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో సాధారణ ఎన్నికల కోసం సింగనమల నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నగరంలోని జూనియర్ కళాశాలలో అనంతపురం నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంతపురం, సింగనమల నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఈవీఎంల కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్‌ఓ జీ.వెంకటేష్, సింగనమల ఆర్‌ఓ వెన్నెల శ్రీను,తహసీల్దార్ శివరామిరెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సిద్దేశ్వర ప్రసాద్, ఈఆర్‌ఓలు, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిని గెలిపించండి

**జేసీ అస్మిత్‌రెడ్డి**

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కాలనీలో బుధవారం తాడిపత్రి టిడిపి ఇన్చార్జ్ జెసి అస్మిత రెడ్డి ప్రచారం నిర్వహించారు. టిడిపిని గెలిపించండి అభివృద్ధి పథంలో పయనించండి అంటూ ప్రచారం కొనసాగించారు. జగన్ మీకు ఇస్తున్న పథకాలు మోసపూరితమైనవని మీకు స్వచ్ఛమైన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెంబర్ వన్ కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు, మధురాజు, రామ్ తుల్లా, సాకల కడ్డీలు నాగేంద్ర, పాల నారాయణస్వామి, విజయ్, దడియాల ఆదినారాయణ, ఆదినారాయణ స్కూల్ కరెస్పాండెడ్ విశ్వనాథ్, సెల్ పాయింట్ చాంద్, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇన్చార్జ్ అరవకొండ, చందు, రహంతుల్లా, నాగరాజు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

- ఆశీర్వదించండి
- కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు
- నియోజకవర్గ వ్యాప్తంగా క్రైస్తవ మత పెద్దల సమీక్షలో అమిలినేని వేడుకోలు



**కళ్యాణదుర్గంటౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గాన్ని అభివృద్ధి బాట లో తీసుకువెళ్లేందుకు దుర్గం ప్రజల అభ్యున్నతికి పాటుపడే విధంగా ఏసుప్రభు చల్లని ఆశీస్సులు ఉండే విధంగా నన్ను గెలిపించి అభివృద్ధి బాటలో నడిపించే విధంగా దేవుని ఆశీస్సులు ఉండే విధంగా నన్ను ఆశీర్వదించాలని కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి సురేంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా క్రైస్తవ మత పెద్దలు అభిమానులు ప్రజా వేదిక కార్యక్ర మం సందర్భంగా క్రైస్తవ మత పెద్దల ఆత్మీయ సమ్మేళన సమావే శంలో పాల్గొన్న సురేంద్రబాబు

మిగతా 3లో

## రమణీయం లక్ష్మీ నారసింహుడి కళ్యాణం

- శ్రీవారి కళ్యాణంను తనివి తీరా చూసి మురిసిపోయిన భక్తజనం
- భక్తులతో నిండిపోయిన ఆలయ పరిసరాలు
- స్వామి, అమ్మ వార్లకు చదివింపులు చదివించిన భక్తులు

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమత్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో బుధవారం రాత్రి శ్రీ వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఉదయం ఆలయంలో అర్చకులు ధ్వజారోహణ గావించారు. సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు స్వరూపడైన లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం వీక్షిం చడానికి ముక్కోటి దేవతలు హాజరవు తారని పురాణ కథనం. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కళ్యాణోత్సవం అత్యంత ప్రాముఖ్య మైనది. శ్రీమన్నా రాయుడి కళ్యాణం కనులారా వీక్షించిన.. దర్శించిన సర్వ పాపాలు తొలగిపో తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. స్వామి వారి కళ్యాణానికి అశేష భక్తజనం మధ్య వేద పండి తులు వేద మంత్రోచ్ఛారణ మధ్య నిర్వహించారు. శ్రీదేవి భూదేవి అమ్మవార్లు సమేతుడైన లక్ష్మీ నరసింహుడి ని ప్రత్యేక పుష్పాలంకరణతో ఆచార్య రుత్వికులు యాగశాలకు చేర్చారు. సంధ్యా సమయంలో శ్రీవారి కళ్యాణం ను కన్నుల పండుగ నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ వేదికను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో ప్రత్యేకంగా వివిధ రకాల పుష్పాలతో సెట్టింగులతో



మిగతా 4లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్ ( సాయంత్రం)
6.32 ( గురువారం )
సహారీ ( ఉదయం)
5.06 ( శుక్రవారం )

## రాష్ట్ర అభివృద్ధి కావాలంటే
# చంద్రబాబు రావాలి

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి అని కలిసికట్టుగా పని చేద్దాం జగన్ ప్రభుత్వాన్ని తరిమికొడదాం అంటూ మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విజయ సింహ హాజరయ్యారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని పయ్యావుల విజయ సింహ కు పూలమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్ తగుపర్తి రాధాకృష్ణ, సర్పంచ్ రాము, వెంకట్ నాయుడు, మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి, మాజీ ఎంపీపీ తిమ్మప్ప, మాజీ జెడ్పిటిసి పర్వతప్ప మాజీ ఎంపీటీసీలు కంచి రాముడు, ఎర్రిస్వామి, కార్యకర్తలు ప్రజలు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు, రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు, ప్రతి నిరుద్యోగ విద్యార్థికి 3000 రూపాయలు, ప్రతి ఇంటింటికి కులాయి వేయించి అన్ని విధాల ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. 50 రోజుల్లో జరిగే ఎన్నికలలో జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని అలాగే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధు, జయప్ప, ప్రవీణ్, చంద్ర, పార్వతమ్మ, సుధీర్, నాగరాజు, రామస్వామి, ఎర్రి స్వామి, శంకరప్ప, మూర్తి, శశిభూషణ నారాయణస్వామి, రామసాగరం శంకరప్ప, ఎర్రి స్వామి, నారాయణస్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను దీవించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండల 75 వీరాపురంలో కుంభమేళా కార్యక్రమంలో, అలాగే ఓ వివాహ మహోత్సవంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి కిష్టప్ప పాల్గొన్నారు. పండితుల వేదమంత్రాలతో ఒకటైన మీ దాంపత్య జీవితం వందేళ్లు హాయిగా సాగిపోవాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం గుమ్మగట్ట మండలం 75 వీరాపురం లో పైయింటి నాగరత్నమ్మ, గోపాల్ దంపతుల ఆహ్వానం మేరకు ఆయన ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సిద్దప్ప, ఉప కోశాధికారి పై తోట రఘు ఇతర సభ్యులతో కలిసి వివాహ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నూతన వధూవరులు విజయలక్ష్మి గోపాల్ లను ఆశీర్వదించి మీ దాంపత్య జీవితంలో ఎలాంటి పొర పొచ్చాలకు తావివ్వకుండా అన్యోన్య జీవితాన్ని సాగించాలని ఆయన నూతన వధూవరులకు తెలిపారు. మీ కొత్త జీవితంలో ఎలాంటి సమస్యలు రాకుండా మసులకుంటూ మీ ముందు తరాల వారికి మీ దాంపత్య జీవితం కొనసాగాలని ఆయన కొనియాడారు.

## సమయపాలన లేని
# సచివాలయ సిబ్బంది...
### మండల అధికారుల పర్యవేక్షణ శూన్యం

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులకుర్తి గ్రామ సచివాలయం నందు సమయపాలన లేని సచివాలయ ఉద్యోగులు పట్టించుకునే నాధుడు లేదనే విధంగా వారికి నచ్చినట్లు వీధుల్లో హాజరు కావడం వారు ఎప్పుడు అనుకుంటే అప్పుడు విధుల నుంచి వెళ్లిపోవడం జరుగుతుందని ఇక్కడ ప్రజల ఆరోపిస్తున్నారు. మా సచివాలయానికి మేమే రాజు మేమే మంత్రి ప్రవర్తించినట్లు ఆంతర్యం ఏమిటి, ప్రజలకు అందుబాటులో ఉండవలసిన సచివాలయ ఉద్యోగులు సమయానికి అందుబాటులో లేకపోవడానికి గల కారణం ఏమిటని ప్రజల ఆరోపిస్తున్నారు. సమయపాలన లేదు ఎప్పుడు పడితే అప్పుడు వెళ్లి వస్తుంటారు, అంటూ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు పలు పత్రికల్లో ప్రచురించిన నిమ్మకు



నీరెత్తినట్లు వ్యవహరించడం ఆంతర్యం ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లెక్కలేని విధంగా అధికారులు అన్న లెక్కలేని విధంగా వ్యవహరించడం పట్ల అంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏవో బలరాం రావును వివరణ కోరగా ముగ్గురు ఉద్యోగస్తులు ఉన్నారు. ఒకరు విఆర్ఓ ఎంఆర్ఓ ఆఫీస్ లో ఉంటారు,సర్వేర్ విధుల్లో భాగంగా ఫీల్డ్ లో ఉంటున్నారు. మరి ఒకరు ఎక్కడికి వెళ్లారు మాకు తెలియదు మీకు నచ్చింది మీరు చేసుకోండి అని సమాధానం ఇచ్చారు.

## నిధి పోర్టల్ ద్వారానే ఏపీజీఎల్ఐ కార్యకలాపాలు

అనంతపురం, మేజర్ న్యూస్ : అన్ని శాఖల ఉద్యోగులకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా (ఏపీజీఎల్ఐ) వ్యవహారాలన్నీ ఇకపై నిధి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో జరుగుతాయి. ఇప్పటికే పాలసీదారుల పాలసీ, స్వీకరించిన ప్రీమియం, లోన్ పొందిన వివరాలను నిధి పోర్టల్ కు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ఏపీజీఎల్ఐ పాలసీ తీసుకున్నవారు, లోన్ పొందిన వారు ఆ పోర్టల్ లో ఉన్న డేటాను పరిశీలించి ధ్రువీకరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు ఏప్రిల్ 30 వరకు అవకాశం ఉంది. పాలసీవారిగా డేటా ముద్రించిన కాపీలు ఆయా శాఖల డీడీవోల ద్వారా పాలసీదారులకు పంపిణీ చేస్తారు. నిధి పోర్టల్ లో ఉద్యోగుల పాలసీ డేటాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఏప్రిల్ 30వ తేదీలోగా dir_ccell_apgli@ap.gov.in కు మెయిల్ ద్వారా ఏపీజీఎల్ఐ కార్యాలయం అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఏప్రిల్ 30లోగా సవరణల కోసం ఎలాంటి అభ్యంతరాలు ఇవ్వకపోతే నిధి పోర్టల్ లో పెట్టిన డేటాను ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఖచ్చితమైనదిగా, అంతిమమైనదిగా పరిగణిస్తారని ఏపీజీఎల్ఐ అధికారులు స్పష్టం చేస్తున్నారు. కావున అనంతపురము మరియు శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో పని చేస్తున్న ఏపీజీఎల్ఐ చందాదారులు బీమా నిర్దేశాలయం, మంగళగిరి వారు జారీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని వారివారి పాలసీ అకౌంట్ లు సరిచూసుకోవలసిందిగా జిల్లా బీమాధికారి(ఉపసంచాలకులు)టి.భాస్కర్ఒకప్రకటనలో తెలిపారు.

## మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎఫెక్ట్ - తాడిపత్రిలో 12,77,000 నగదు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో తాడిపత్రి



పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి పత్రాలు లేకుండా తరలి స్తున్న రూ,12,77,000 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణ లోని ఆర్టీసీ బస్టాండ్ నందు అర్బన్ సీఐ మురళీకృష్ణ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా డోనుకు చెందిన నరేంద్ర అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో బ్యాగులో తనిఖీ చేయగా 12,77,000 రూపాయలు నగదు ఉన్నట్లు గుర్తించారు. డబ్బుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ కోసం ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## సింహ వాహనంపై చెన్నకేశవులు

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం నుంచి అభిషేకాలు అర్చనలు హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎనిమిది గంటల నుంచి సింహ వాహనంపై శ్రీ లక్ష్మీ శివశన్నకేశ్వర స్వామి విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగింపు చేశారు.

## సీటు వదిలిన రాముడు..
### డిప్యూటీ తహశీల్దారుగా మల్లేష్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గత కొన్ని సంవత్సరాలుగా ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దారుగాను, ఎఫ్ఎసి తహసిల్దార్ గాపే పనిచేసిన రాము ఎట్టకేలకు సీటు వదిలి అనంతపురానికి బదిలీ అయ్యాడు. పుట్లూరు మండలంలో డిప్యూటీ తహశీల్దారుగా పనిచేస్తు న్న మల్లేష్ ప్రసాద్ గుంతకల్ డిప్యూటీ తహశీల్దారుగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దారు రాము అనంతపురం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతల స్వీకరించిన మల్లేష్ ప్రసాదుకు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు ఆర్థిక సాయం చేసిన కౌన్సిలర్ కుమారుడు చిన్నం యల్లప్ప



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని 12వ వార్డు లో మారెమ్మ గుడి వద్ద నివాసముంటూ గుజిరీలో పని చేసుకుంటున్నా వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్తకు అనారోగ్య కారణంగా లివర్ కిడ్నీలు చెడిపోయా యని చికిత్స నిమిత్తం గుంతకల్లు హాస్పిటల్లో అడ్మిట్ చేసిన విషయం తెలుసుకున్న 12 వార్డు కౌన్సిలర్ చిన్నం పెద్ద వెంకటేశ్వర్లు కుమారుడు చిన్నం యల్లప్ప ఆ కుటుంబాన్ని పరామర్శించి 5000రూపాయలను చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

## వధూవరులను ఆశీర్వదించిన మెట్టు గోవిందరెడ్డి



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలంలోని కెపీ దొడ్డి గ్రామం వాస్తవ్యులు తిప్పయ్య కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ ఏపీఐఐసీ ఛైర్మన్, రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి హాజరై నూతన వధూవరులను పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు రైతులకు
# వడ్డీ మాత్రమే కట్టుకొని రెన్యువల్ చేయాలి
### ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జయచంద్ర రెడ్డి

కనేకల్లు, మేజర్ న్యూస్ : గత ఏడాది ఈ ఏడాది వర్షాలు లేక రైతుల తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని (ఆంధ్ర బ్యాంకు) యూనియన్ బ్యాంక్ రైతుల నుండి వడ్డీ మాత్రమే కట్టుకొని రెన్యువల్ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జై చంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ కి మరియు కనేకల్ బ్రాంచ్ మేనేజర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ కనేకల్ లో గల రెండు సొసైటీ బ్యాంకులో స్టేట్ బ్యాంకు గ్రామీణ బ్యాంకు రైతులు రుణాలు తీసుకున్న బాకీ కి రీ షెడ్యూల్ కోసం వడ్డీ మాత్రమే కట్టించుకుంటున్నారని తెలిపారు. కానీ ఒక్క యూనియన్ బ్యాంకు మాత్రమే వడ్డీ అసలు కట్టించు కోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో డబ్బులు చేతకాక నానా ఇబ్బందులు పడుతూ అధిక మొత్తంలో వడ్డీ రూపంలో తెచ్చి కడుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూనియన్ బ్యాంకు వారు కూడా ఇతర బ్యాంకులో మాదిరిగానే వడ్డీ మాత్రమే కట్టించుకుని క్రాప్ లోన్లు గోల్డ్ లోన్లు రీ షెడ్యూల్ చేయాలని ఆరేమని మేనేజర్ ని కి విజ్ఞప్తి చేశామన్నారు. గత ఏడాది



ఈ ఏడాది అతివృష్టి అనావృష్టి వలన రైతులు వేసిన పంటలు పెట్టుబడులు కూడా చేతకి రాక రైతాంగం తీర నష్టాల్లో ఉందన్నారు. రైతులకు రావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ కానీ ఇన్సూరెన్స్ గాని రాకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజరు రైతుల మీద ప్రత్యేక ఉంచి వడ్డీ మాత్రమే కట్టించుకొని రీ షెడ్యూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేక ద్వారా తెలివేమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు, రైతులు భీమారెడ్డి, గిరిజమ్మ, నరసింహులు, చంద్రారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం జిల్లా ఓపెన్ స్కూల్ పరీక్షల్లో జరుగుతున్న అవకతవకలను.. ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ల ఇష్టా తీరును అరికట్టాలని నిరుద్యో గుల సంఘం నాయకులు రామన్న, ఏఐఎస్ఎ నాయకులు ఆలం స్థానిక కేఎస్ఆర్ పాఠశాలలో ఏసి గోవింద్ నాయక్ కు వినతిపత్రం సమర్పించారు.

● అనంతపురం విద్య, మేజర్ న్యూస్

## గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి తీరని లోటు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు అకాల మృతి తీరని లోటని నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ అన్నారు. ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కారానికి విశేషంగా కృషి చేశారని నాలుగు సార్లు నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ గా ఒకసారి కార్పొరేషన్ చైర్మన్ గా పని చేశాడని, దాదాపు 20 సంవత్సరాలుగా నాగేశ్వరరావు దగ్గర కలిసి పనిచేయడం జరిగిందని ఈరోజు ఆయన మరణం నాయి బ్రాహ్మణులకు తీరంలోటని తెలిపారు. ఆయన మృతికి సానుభూతి తెలిపి, వీరి కుటుంబమునకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సజావుగా సాగుతున్న పదవ తరగతి పరీక్షలు - ఎంఈఓ మల్లారెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షలు సజావుగా సాగుతున్నాయని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో మూడు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల పరీక్షలు రాస్తున్నారని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2. శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, 3.ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, మూడు పరీక్ష కేంద్రాలలో 497మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 456 మంది పరీక్షలు హాజరయ్యారని, 41 మంది పరీక్షలు హాజరు కాలేదని తెలిపారు. ఫ్లేయింగ్ స్క్వాడ్ రవి నాయక్ బెలుగుప్పలోని మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని ఎంఈఓ తెలిపారు.

## తెదేపాలో పలువురు చేరిక

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం చంద్రబాబు సమక్షంలో



తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గుమ్మలూరు జయరాములు ప్రకటిస్తారని గుమ్మనూరు సోదరులు గుంతకల్లు నియోజకవర్గం లో పరిచయ కార్యక్రమం చేపట్టి గత రెండు రోజుల నుంచి పామిడి పట్టణంలో గుమ్మనూరు సోదరులు శ్రీనివాసులు యువ నాయకుడు ఈశ్వర్ బుధవారం పామిడి పట్టణంలో పరిచయ కార్యక్రమం చేపట్టిన తర్వాత పామిడి పట్టణంలో సోమశేఖర్ కుటుంబ సభ్యులు నిమ్మకాయల సినా కుటుంబ సభ్యులు తదితరులు అనంతరం వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా 2024లో ఎందుకంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రాష్ట్రం నిరుద్యోగులకు యువతకు అనేక పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో రోజు రోజుకి పార్టీ బలపడడం ఖాయమన్నారు. మేము గత 15 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నాము మా పైన కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు మా నియోజకవర్గంలోకి వెళ్లి అడిగిన గుమ్మునూ రు కుటుంబ సభ్యుల గురించి చెబుతారు ఎప్పటికీ మేము సేవ చేయడానికి ఉన్నాము కానీ మాకు వ్యాపారాలు గాని వేరే కార్యక్రమాలు లేవు మీ ఆదరణతో అఖండ మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి గిఫ్టుగా ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, ముసలి రెడ్డి, ప్రసాద్, భోగేశ్వర చంద్ర, ఆచారి పోతులూరి, నాగరాజు, ఓబులేష్, రవి సుంకిరెడ్డి, గంప మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నియోజకవర్గాన్ని

## అభివృద్ధి పథంలో నడిపిస్తా..

మొదటి పేజీ తరువాయి

కళ్యాణదుర్గం అభివృద్ధికి అందరి సహకారంతో అభివృద్ధి చేయాలని తపన నన్ను ఈ నియోజకవ ర్గంలో తరఫున టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ఎంపిక చేసిందని ఈ తరుణంలో దుర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని టిడిపి పార్టీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర పురోభి వృద్ధికి ముందడుగు వేసినట్లు అవుతుందని ఈ సందర్భంగా అమలి నేని క్రైస్తవ మత పెద్దలు అభిమానులను విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆశీస్సులతో అందుకు అందరూ సమిష్టిగా కృషిచేసి తెలుగుదేశం పార్టీ విజయపతంలో నడిపిస్తే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం తప్పకుండా జరుగుతుందన్నారు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని సామాజిక వర్గాలకు ఇక్కడ తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తారని నాపై నమ్మకం నుంచి ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు.

### గవి మఠం ప్రాంగణంలో...

## సందడి.. సందడిగా లంకా దహనం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములో ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం లో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు తుది ఘట్టానికి చేరుకున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం పాల్గుణ శుద్ధ ఏకాదశి సాయంత్రం 7 గంటలకు లంకా దహనము కార్యక్రమాన్ని వేడుకగా, సందడి సందడిగా, కోలాహలంగా నిర్వహించారు. గవి మఠం పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశానుసారం సహాయ కమిషనర్ చిట్టెమ్మ, ఉత్తరాధికారి డాక్టర్ శ్రీ కరి బసవ రాజేంద్ర స్వాములు, ఆదోని చౌకీ మఠం పీఠాధిపతులు కళ్యాణి స్వామి ఆధ్వర్యంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి కొలువు దీర్చారు. సాయంత్రం ప్రత్యేక పూజలు ఆచరించి మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవ మూర్తిని ప్రదర్శనగా తీసుకెళ్లి వాహనంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవి గజలక్ష్మి ( ఏనుగు ) ముందుకు సాగగా , భక్తజన సందోహం నడుమ గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న కుడి వరకు స్వామివారిని ఊరేగించారు. అనంతరం లంకా దహనము ప్రాంగణానికి చేరుకుని అక్కడ ఉత్సవమూర్తిని అధిష్టించి శాస్త్రోప్తంగా పూజలు జరిపారు. తదుపరి గవి మఠం సిబ్బంది విశేషంగా తరలివచ్చిన భక్తజన సందడి నడుమ లంకా దహనానికి శ్రీకారం చుట్టారు. రంగురంగుల బాణసంచా పేల్చడంతో గవి మఠ ప్రాంగణం టపాసులు కాంతులతో వెలుగులీనింది. మిరిమిట్లు గొలిపే టపాసులను ఆకాశం వైపు వదలడంతో భక్తజనం కేరింతలు కొట్టారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేకువ జామునే తొలుత అర్చకులు విరుపాక్షి గవి మఠంలో వెలసిన సిద్దేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, విశిష్ట పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వేలాదిమంది భక్తులతో గవి మఠ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. లంకా దహనం సందర్భంగా గుంతకల్ డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ అర్బన్ సీఐ సురేష్ బాబు, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది నారాయణస్వామి, మధు, రఘు రాములు, వెంకటేశులు, కరి బసి, గణేష్, గోపి, వీర శైవ సంఘం ప్రతినిధులు పెద్ద వీరప్ప, పాల్తూరు శంకర్, ఎంపీ. మల్లికార్జున పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.





## జెసి కుటుంబ నాయకత్వాన్ని స్వాగతిస్తున్న తాడిపత్రి ప్రజలు

### టిడిపిలోకి మొదలైన వలసలు

### జెసి కుటుంబం వైపు అడుగులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరిగాయి. జెసి కుటుంబ నేపథ్యాన్ని పెద్ద ఎత్తున తాడపత్రి ప్రజలు స్వాగతిస్తున్నారు. తాడపత్రి నియోజకవర్గంలో వారికంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న నేపథ్యంలో పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతుంది. టిడిపి వరసల పర్వం తో జెసి వైపు జాడలు మొదలయ్యాయి. జెసి కుటుంబం పై అసమతితో గతంలో దూరమైన నాయకులు, కార్యకర్తలు తిరిగి జెసి గూటికి చేరడానికి సిద్ధమయ్యారు. కాకర్ల రంగనాథ్ గత టిడిపి ప్రభుత్వ హాయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం టిడిపిలో ఉత్సాహపరితంగా కష్టపడి పనిచేసే గెలుపుకు కారణం అయ్యారు. అలాగే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎం ఏ రంగారెడ్డి గతంలో ఎన్నో రాజకీయ అంశాలు అటు జెసి దివాకర్ రెడ్డి తో ఇటు జేసీ ప్రభాకర్ రెడ్డితో చర్చించిన వ్యక్తి గా చెప్పవచ్చు. అలాగే జెసి కుటుంబ వీరాభిమానిగా ఉన్న ముస్లిం సోదరుడు గోరా జేసీ ప్రభాకర్ రెడ్డి కుటుంబ సోదరుడిగా ఎన్నో సేవలు అందించినట్లు చెప్పవచ్చు. అలాగే బుధవారం వి.ఆర్ రామిరెడ్డి వర్గం మరి కొంతమంది నాయకులు జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.అలాగే మరికొంతమంది జెసి చెంతకు చేరడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. అలాగే జెసి కుటుంబానికి దూరమైన ఇరువురు నాయకులు దగ్గరవుతున్నట్లు టిడిపి నాయకుల సమాచారం.

## మాజీ మంత్రి పల్లె ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** కొత్తచెరువు పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుంచి టిడిపి పార్టీలోకి 25 కుటుంబాల సభ్యులు చేరారు. బుధవారం ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ, తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమనీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంతో ప్రజలు బాగా విసిగిపోయారని, ఎప్పుడెప్పుడు ఎన్నికల వస్తాయా అని ఎదురుచూస్తూ ఈ ఎన్నికల్లో టీడీపీనీ అధికారంలోకి తీసుకొని రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారనీ అన్నారు. ఈ సందర్భంగా వైసీపీని వీడిన కుటుంబాలు మాట్లాడు తూ,.. వైసీపీ లో ఉంటే తమకు ఎలాంటి న్యాయం జరగదనీ భావించి వైసీపీ కి చెందిన 25 కుటుంబాలు టీడీపీ లోకి చేరినట్లు తెలిపారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



సమక్షంలో 25 వైసీపీ కుటుంబాలు టీడీపీ కండువా కప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని, పుట్టపర్తిలో పల్లె ఎమ్మెల్యే ఐతే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుం దన్నారు. మా పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే టీడీపీ అధికారం లోకి రావాలని, ముఖ్యంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి ఎంతో బాగుంటుందని భావించే టీడీపీ పార్టీలోకి చేరామని వైసీపీకి గుడ్ బై చెప్పిన కొత్త చెరువు బిసి కాలనికి చెందిన విజయ్, నాగేంద్ర, అస్లాం, రాజేష్, హరీష్, కార్తీక్, రాజా, జాఫర్, నవీన్, గంగాద్రి, నరేష్, మురళి, మోహన్, చరణ్, దుర్గాప్రసాద్ తో పాటు పలు కుటుంబాలు, పలువురు మహిళలు టీడీపీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ టిడిపి నాయకుడు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ చంద్రమోహన్, టీడీపీ కుటుంబ సభ్యులు, టీడీపీ, జనసెన, బిజెపి ఉమ్మడి పార్టీల కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 5కుటుంబాల వైసీపీలోకి చేరిక



**తాడిపత్రి మేయర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని తాతగారి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగాతిరుపతి నాయుడు, లోక్నాథ్ రెడ్డి, నాగేంద్ర, ఉపేంద్ర తో 5 ఐదు కుటుంబాలు టిడిపి వీడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి బుధవారం చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కార్యకర్తలకు వైసీపీ కండువా కప్పి సాధర్వంగ ఆహ్వానించారు. కార్యకర్తలకు, నాయకులకు ఎప్పటికీ ఎన్నంటూ ఉంటానని ఆయన తెలిపారు. కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై వైఎస్ఆర్సిపి పార్టీలు చేరుతున్నట్లు కార్యకర్తలు తెలిపారు. అలాగే వైఎస్ఆర్సిపి గెలుపు కోసం తమ వంతు సాయశక్తులు కృషి చేస్తామని అన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని
# పక్కాగా అమలు చేయాలి
### ఉరవకొండ ఎంపీడీవో అమృత్ రాజ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పక్కాగా అమలు చేయాలని ఉరవకొండ ఎంపీడీవో అమృత రాజు బూతు స్థాయి అధికారు లకు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశభవనంలో బిఎల్‌వో లకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల కోడ్ ను పటిష్టంగా, కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా సచివాలయాల పరిధిలో రాజకీయ పార్టీల రంగులు, జెండాలు, హోర్డింగులు, పోస్టర్లు, బ్యానర్లు, స్టిక్కర్లు, ఫోటోలు తదితర వాటిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన్న వాలంటీర్లు, ప్రభుత్వ సిబ్బంది ఎవరు పాల్గొన్నా సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం చేరవేయాలని సూచించారు. ఇందులో ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓపిఆర్‌డి చంద్రమౌళి పాల్గొన్నారు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో
# సీతమ్మ సారె సమర్పణ
### పోస్టర్ ను ఆవిష్కరించిన దత్త పీటం ఉత్తరాదికారి దత్త విజయనంద తీర్థ స్వామి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రామాయణ కథా నాయకీ అయెనిజ భూమాత పుత్రిక, మహా సాధ్వి శ్రీ రాముని పట్ట మహిషి అయిన సీత దేవి గురుంచి తలచుకోడమే పుణ్యం అని, ముఖ్యంగా 500 సం.రాల తర్వాత అయోధ్య శ్రీరాముని ప్రతిష్ట జరిగిన తర్వాత ప్రతి వ్యక్తి హిందువుగా పుట్టడం గర్వించదగ్గ విషయమని దత్త పీటం ఉత్తరాదికారి దత్త విజయనంద తీర్థ స్వామి అన్నారు.
ఈరోజు ఉదయం త్రిపుష్కర మహోత్సవంను ముగించుకొని తిరిగి మైసూరు వెళ్ళేటప్పుడు స్థానిక దత్త మందిరం లో సాయి ట్రస్ట్ సభ్యులను ఆయన ఆశీర్వదించారు. సీతమ్మ వారి జన్మ సంవత్సరం శోభకృత్ నామ సంవత్సరంను పురస్కరించుకొని 60 సం.రాలకు ఒక్క సారి వచ్చే జన్మ సంవత్సరం సందర్భంగా లిసీతమ్మ వారి సారె సమర్పణ కార్యక్రమంలి పోస్టర్ ను స్వామిజి ఆవిష్కరించారు. రాష్ట్రము లో మొట్ట మొదటి సారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న సాయి ట్రస్ట్ ను స్వామిజి అభినందించారు. ప్రతి మనిషి జీవితంలో ఇది ఒక అద్భుత అవకాశం అని అందరు పాల్గొనాలని అని, ఇటువంటి కార్యక్రమం వలన రాష్ట్రము సుభిక్షముగా ఉంటుందని అమ్మవారు ప్రతి ఇంట అడ బిడ్డ గా భావించి ప్రతి ఒక్కరు సారె సమర్పించాలని స్వామిజి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జ్ఞానసాగర దత్త పీటం ట్రస్ట్ శర్మ గోపాల్, తిరుపాల్ రెడ్డి, దత్త భక్తులు సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్, నారాయణ, రాఘవేంద్ర, యూ ట్యూబర్ అంజి తదితరులు, పాల్గొన్నారు.

## సురేంద్రబాబు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నుంచి కొన్ని కుటుంబాలు టిడిపిలో చేరిక



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మసముద్రం మండలం వైఎస్ఆర్ సీపీ నాయకులు సురేంద్ర నాయకత్వ ఆధ్వర్యంలో దాదాపుగా 70, 80 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంలో పార్టీలో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలోని రాష్ట్ర అభివృద్ధికి పురోగతి కనిపిస్తోందని జగన్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు ఎంత మాత్రం న్యాయం చేకూరలేదని అయితే విజన్ ఉన్న చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కడితే రాష్ట్ర అభివృద్ధికి దోహద పడుతుందని ఇటువంటి తరుణంలో తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లుగా వారు తెలియజేస్తూ అందులో భాగంగానే టిడిపికి పార్టీ కోసం తమవంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు అమలు లేని సురేంద్రబాబుకు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు తెలియజేశారు.

# రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్‌కు కౌన్సెలింగ్ నిర్వహించండి

**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి గొడవలు, నేరాల జోలికెళ్లకుండా నిఘా వేయండి**

**ప్రశాంత ఎన్నికల నిర్వాహణకు సహకరించాలని తెలియజేయండి**

**లేదంటే చట్టం గట్టిగా పనిచేస్తుందని హెచ్చరించండి**

**- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులను పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ చేపట్టాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశించారు. ఎలాంటి గొడవలు, నేరాల జోలికెళ్లకుండా గట్టి నిఘా వేయాలన్నారు. సమస్యలు సృష్టించే ట్రబుల్ మాంగర్స్, పాత నేర చరిత కల్గిన రౌడీషీటర్ల ప్రస్తుత జీవన విధానం మరియు స్థితిగతులపై ఆరా తీయాలన్నారు. మీరు ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం తెలియజేయాలన్నారు. పాత పంథా మళ్లీ పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తప్పవని సూచించాలన్నారు. ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లు బుద్ధిగా జీవించాలి. లేదంటే చట్టపరంగా ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎన్నికల వేళ... ప్రతీ రౌడీషీటర్, ట్రబుల్ మాంగర్ కదలికలపై లోతుగా నిఘా వేయాలని ఆయా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తోక జాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడతతో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా... నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేంక్షించవద్దని పేర్కొనాలన్నారు.
**జిల్లాలో ఎన్నికల వేళ...**ఎక్కడైనా ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్లు ఆగడాలు/దౌర్జన్యాలు చేస్తున్నా, పాత పంథా కొనసాగిస్తున్నా, ఏదైనా హింస, అల్లర్లు, గొడవలకు పాల్పడుతున్నా వెంటనే తన ఫోన్ నంబర్ 9440796800 కు సమాచారం పంపాలన్నారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడంతో వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

# సందులో సడేమియా..!!

**మొదటి పేజీ తరువాయి**

ఇక్కడ రమారమీ సెంటు విలువ దాదాపు రూ.పది లక్షల వరకు ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్ణయించడం విశేషం. అయితే ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి పంచాయతీ నుండి పొందాల్సిన అనుమతి పొందకుండా, అహూడా నుండి పొందాల్సిన అనుమతి పొందకుండా, ప్రజా ప్రయోజనార్థం వదలాల్సిన స్థలం వదలకుండా, ఇలా పూర్తిగా నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వేసి క్రయవిక్రయాలు జరుపుతున్నారని మేజర్‌న్యూస్‌కు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. మరి ఈ విషయంపై స్థానిక పంచాయతీ కార్యదర్శి, స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి, అహుడా అధికారులు ఏ మేరకు స్పందిస్తారో, ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. మరింత సమాచారంతో మీ మేజర్ న్యూస్ మరో కథనంలో. ఈ అనధికారిక వెంచర్లో ఎవరెవరికి వాటాలు ఉన్నాయి, ఈ విషయం ఆ వైసీపీ ముఖ్య నేతలకు తెలుసా, ఎన్నికల సమయంలో తాయిలాల్లో భాగంగా ఇది ఆ ముఖ్యుల సమక్షంలోనే ఇదంతా నడుస్తున్నదా? అన్నది కూడా తెలియాల్సి ఉంది.

## తగ్గుపర్తి గ్రామంలోని వినాయక దేవాలయంలో నూతన మండపం, గోపురం, కలశ ప్రతిష్ట

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో బుధవారం శ్రీ వినాయక దేవాలయం నందు నూతన మండపం, గోపుర మరియు కళశ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ముందుగా దేవాల యంలో గణపతి పూజ, గోపూజ పుణ్యాహవచనం, కళశ స్థాపన, గణపతి నవగ్రహ హోమం, అంగన్యాస కళాన్యాస జీవకళ న్యాస హోమాలు, మహాబలి పూర్ణహుతి, కార్యక్రమాలు అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పాల్గొని కలశంతో ఆలయ ప్రదర్శనలు చేశారు. వినాయకుని పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాల వినియోగం అన్నదానంతో పూజా కార్యక్రమాలు ముగిసాయి.



# రమణీయం లక్ష్మీ నారసింహుడి కళ్యాణం

**మొదటి పేజీ తరువాయి**

తీర్చిదిద్దారు. కళ్యాణ మండపానికి విద్యుత్ దీపాలంకరణ చేయడంతో దేదీప్య మానంగా వెలుగులు విరిజిమ్మాయి. శ్రీవారి కళ్యాణంలో తిలకించడానికి పట్టణం నుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి సైతం భక్తులు పెద్ద ఎత్తున హాజరై కనులారా వీక్షించి పునీతులయ్యారు. భక్తుల సందడితో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా నే వివాహం తిలకించ దానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల పేర్ల మీద చదివింపులు చదివించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**కదిరి, మేజర్ న్యూస్ :**



కదిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి కల్యాణం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆధ్వర్యంలో స్వామివారికి సంవత్సరం పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం టీటీడీ తరఫున జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగానే జిల్లా కలెక్టర్ కు ఆలయ తూర్పు రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఆలయ ప్రధానా ర్చకులు నరసింహ చార్యులు ఆధ్వర్యంలో అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొ న్నారు. కార్యక్రమంలో కదిరి ఆర్డీవో వంశీకృష్ణ, ఇతర రెవెన్యూ అధికా రులు పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చిన జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి పట్టణ పరిధిలోని 2 వార్డ్ ఏటిగడ్డ పాలెంలో టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి పర్యటనలో స్థానిక వార్డు ప్రజలు నీటి సమస్యతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన గతంలో దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా సమస్య పరిష్కారమే ధ్యేయంగా జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం సొంత నిధులతో బోర్ మోటర్ ఏర్పాటుచేసి నీటి సమస్యకు పరిష్కారం చూపారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానిక ప్రజలు జేసీ అస్మిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కర్నాటక లిక్కర్ విక్రయిస్తున్న నిందితుడి అరెస్టు

**– 864 టెట్రా పాకెట్లు స్వాధీనం... ఇతనిపై ఇదివరకే మూడు కేసులు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ ఆదేశాల మేరకు అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు కర్నాటక లిక్కర్ విక్రయిస్తున్న నిందితుడు రమేష్ ను అరెస్టు చేశారు. పక్కాగా రాబడిన సమాచారం మేరకు సి.ఐ ప్రతాపరెడ్డి, ఎస్సై నాగమధుల ఆధ్వర్యంలో స్థానిక వికలాంగుల కొట్టాలకు చెందిన ఇతనిని అరెస్టు చేసి 864 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. కర్నాటక రాష్ట్రం బళ్లారి నుండి కొనుగోలు చేసి టెట్రా పాకెట్లను అక్రమంగా తరలించి అనంతపురంలో అధిక సొమ్ముకు విక్రయిస్తున్నాడు. ఇతనిపై ఇదివరకే కుందిర్పి పోలీసు స్టేషన్ మరియు అనంతపురం సెబ్ పోలీసు స్టేషన్లలో 3 కేసులు ఉన్నాయి.

## ఘనంగా పోషణ పక్వాడా వేడుకలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని ముత్యాలమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడా – 2024 వేడుకలు ఘనంగా జరిగాయి. ఐసీడీఎస్ అనంద్రపురం రూరల్ సూపర్వైజర్ జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరై పోషణ పక్వాడా ప్రాధాన్యతను వివరించారు. ధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకు కూరలు, గుడ్లు, మాంసము/ –చేపలు తదితర పోషక విలువలు కలిగిన ఆహారం రోజూ తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ప్లాస్టి పౌష్టికాహారాన్ని లబ్ధిదారులు స్వనియోగం చేసుకోవాలని తెలియజేశారు. అందుబాటులో ఉన్న పోషకాహారాన్ని గర్భిణులు, బాలింతలు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని చెప్పారు. అనంతరం పోషణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు రమణమ్మ, గంగ, వైద్యసిబ్బంది, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఒకరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.5వేలు జరిమాన

**– అనంతపురం పిఏఎస్ జే కోర్టు వెలువరింపు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో జరిగిన హత్యాయత్నం కేసులో ఒకరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 5 వేలు జరిమాన విధిస్తూ అనంతపురం పి ఏ ఎస్ జే కోర్టు తీర్పు వెలువరించింది. వివరాలు... స్థానిక రహమత్ నగర్ కు చెందిన ఉమా మహేష్ వ్యాన్ డ్రైవర్ గా పని చేస్తూ జీవించేవాడు. 06-12-2018 తేదీన ఇతనికి మరియు అదే రహమత్ నగర్ కు చెందిన మహమ్మద్ ముషాదిక్ మధ్య చిన్నపాటి వాగ్వాదం తలెత్తింది. ఇదే కారణంతో మహమ్మద్ ముషాదిక్ ఉమామహేష్ ను కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈఘటనపై స్థానిక టూటౌన్ పోలీసు స్టేషన్లో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై ఎం.బలరామరావు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేశారు. ఈకేసులో అన్ని కోణాల్లో విచారించిన పి ఏ ఎస్ జే కోర్టు జడ్జి శ్రీమతి ధీన గారు ఈరోజు నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, రూ.5 వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. దర్యాప్తు అధికారి ఎస్సై ఎం.బలరామరావు, పిపి వెంకట్రామిరెడ్డి, కోర్టు మానిటరింగ్ సిబ్బంది ఏఎస్సై కృష్ణ, కానిస్టేబుళ్లు కుమార్, రామకృష్ణలను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందించారు.

## కురుబలు అన్ని రంగాల్లో రాణించాలి

**– రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి**

మడకశిర మేజర్ న్యూస్ : మారుతున్న కాలంతో కురుబలు ఇతర సామాజిక వర్గాలతో పాటు అన్ని రంగాల్లోను అందులో యువత రాణించాలని రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. బుధవారం మండల పరిధిలోని హారేసముద్రం గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా ఆసామాజిక వర్గ వాసులు సాంప్రదాయ బద్దంగా చేపట్టారు. ఈ విగ్రహావిషర్కణకు ముఖ్య అతిథిగా రవిశేఖర్ రెడ్డి హజరైన తరుణంలో డప్పు వయుధ్యాలతో ఆ సామాజిక నేతలు స్వాగతించి అనంతరం గజమాలతో ఘన సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కలిసి కట్టుగా తమ ఆరాధ్య దైవం భక్త కనకదాస విగ్రహం ప్రతిష్టాపన చేసుకోవడం బావితరాలకు బాసటగా నిల్పడంతో పాటు ముఖ్యంగా నాకు ఆనందాన్ని పంచిందని కితాబిచ్చారు. ఈయన వెంట స్థానిక హారేసముద్రం సర్పంచ్ కరియన్న, నాగరాజు,ఫణి యాదవ్, పురుషోత్తం, దివాకర్,లోకేష్, దొడ్డయ్య, ఈశ్వరప్ప, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.



# దంత సంరక్షణ చాలా అవసరం..

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబికా దేవి**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ . ఈ బి దేవి ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య శుభ్రత మాసోత్సవం సందర్భంగా జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు సాగినది. డిఎంహెచ్వో కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా దంత సంరక్షణ చాలా ముఖ్యమైనది నోటి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల దంత సమస్యలు చిగుళ్ల సమస్యలు టాన్సిల్స్ ,ఊపిరితిత్తులు గుండె సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. నోరు, దంతాలను శుభ్రంగా ఉంచుకోగలిగితే చిగుళ్ళ వాపు , దంత క్షయాన్ని నిర్మూలించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు పరిశుభ్రమైన నీరు తీసుకోవడం వల్ల నోటి దుర్వాసన పోషకాహార లోపం అలాగే దంత, ఎముకల ఫ్లోరోసిస్ ను కూడా నివారించవచ్చు. జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి మాట్లాడుతూ క్రమం తప్పకుండా రోజు రెండుసార్లు దంత ధావన ,రెండు లేదా మూడు నెలలకు ఒకసారి టూత్ బ్రష్ మార్చడం కనీసం ఆరు నెలలకు ఒకసారైనా దంత వైద్యున్ని సంప్రదించి తగు సలహాలు సూచనలు తీసుకోవాలి. అలాగే జంక్ ఫుడ్స్ ,ఫ్రైడ్ ఫుడ్స్ , తీపి పదార్థములు , ముఖ్యంగా పొగాకు సంబంధ ఉత్పత్తులు వాడుతున్న వారికి దంతాలు చిగుళ్ల సమస్యలతోపాటు నోటి అన్నవాహిక, జీర్ణాశయ, ఊపిరితిత్తులు మరియు గుండె సంబంధిత క్యాన్సర్లు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. మంచి జీవనశైలి ఆహారపు అలవాట్ల వలన పోషకాహార లోపాన్ని నివారించి మంచి ఆరోగ్యవంతులుగా జీవించగలరు. అలాగే మధుమేహం ,రక్తపోటు, , గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు నోటి శుభ్రతపై మరింత జాగ్రత్త వహించాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఓబులు, స్టాటిస్టికల్ ఆఫీసర్ రఫీ, ఎన్సి డి ఆంజనేయు లు, ప్రేమ్, శ్రీరామ్, కిషోర్, సిబ్బంది అలాగే డెమో సెక్షన్ త్యాగరాజు, గంగాధర్, డిఇఐసి మేనేజర్ సిబ్బంది నేషనల్ హెల్త్ మిషన్ శ్రీ కిషోర్ , సిబ్బంది అలాగే వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సిబ్బంది, ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచేలా జగన్ పాలన..

**– వైఎస్సార్సీపీ 58 నెలల పాలన జనరంజకం– శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మరోసారి వైయస్ జగనన్నకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, 58 నెలల పాలనలో సాహసోపేతమైన సంక్షేమ పథకాలను అమలుచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించిన ఘనత జగనన్నకు దక్కుతుందని వీరాంజనేయులు అన్నారు.బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో కే. వి. యస్.నగర్, గిరిప్రసాద్ నగర్, దక్షిణామూర్తి నగర్, చాకలి ఐలమ్మ కాలనీలలో పార్టీ నాయకులతో కలసి ఆయన పర్యటించారు.కాలనీలలోని వైఎస్సార్సీపీ శ్రేణులు స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాల లబ్ధిపై ఆరా తీశారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు జగనన్న ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారని మీ అందరూ ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.వీరాంజనేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇస్తామంటున్న పథకాలకు షూరిటీ, టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ లేదన్నారు. ప్రజలను మోసం చేయడానికి అమలు కాని వాగ్దానాలతో ఓట్ల కోసం వస్తున్న టిడిపికి సరైన సమాధానం చెప్పాలని ప్రజలకు తెలిపారు. జగనన్న చెప్పిన మాట ప్రకారం సంక్షేమం ,అభివృద్ధి చేసి చూపించారన్నారు. ఇంటింటికి వెళ్ళినప్పుడు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అందాయని మా ఓటు ఫ్యాన్ గుర్తుకు వేస్తామని ప్రజలు వారి అభిప్రాయాన్ని తెలియజేస్తూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తుకోసం టిడిపిని గెలిపించండి

**– ప్రచార కార్యక్రమంలో కందికుంట యశోద దేవి**

**కదిరి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి వచ్చాక రాష్ట్రంలో విధ్వంస పాలనతో పూర్తిగా నాశనమైందని, రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టాలంటే చంద్రబాబు తోనే సాధ్యమని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోద దేవి ఓటర్లను కోరారు. బుధవారం కదిరి పట్టణంలోని పదవ వార్డు నందు ఇందిరా ప్రచార కార్యక్రమాన్ని కందికుంట యశోద దేవి కందికుంట యశోద దేవి కొనసా గించారు. ఇంటింటికి వెళ్లి త్వరలో జరగను న్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించా లని కందికుంట యశోద దేవి ఓటర్లను అభ్య ర్థించారు. ఈ సందర్భంగా అని చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కదిరి నియోజక ప్రజలకు 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కందికుంట కుటుం బమని, ఆ కుటుంబా నికి రానున్న ఎన్నికల్లో అండగా నిలవాలని పిలుపునిచ్చారు . కార్యకర్తలతో పాటు ప్రజలు అన్న మేము సమస్యల్లో ఉన్నామంటే.. వెంటనే స్పందించేది మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అని తెలిపారు. అలాంటి కుటుంబానికి మద్దతు పలికి రానున్న ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళ నాయకురాలు పర్వీన్ భాను, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కాటం మనోజ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## బండారు శ్రావణిని ఆదరించండి

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీ లోని గాంధీనగర్ , సుందర్ నగర్, కాలనీలో టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ,సోదరి బండారు కిన్నెర శ్రీ , ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్ పి టి సి, ఎంపీటీసీలు , సర్పంచులు, టీడీపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలి

**- సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి, అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని మళ్లీ ముఖ్యమంత్రి గా నారాచంద్రబాబు నాయుడును చేసుకుందామని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంను సవితమ్మ నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సవితమ్మ టిడిపికి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అయితే నాలుగో వార్డు మొత్తం సవితమ్మ రావడంతో పసుపు మయమైంది. నాలుగో వార్డ్ నందు కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండాలని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి తీరాలంటే చంద్రబాబునాయుడు సీఎం గా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ముసలి వారి దగ్గర కూడా తమకు ఓటు వేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హరి సర్పంచ్ శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, రఘు, రామలింగ, వాసుదేవ రెడ్డి, బాబుల్ రెడ్డి, గుంటూరు సూర్యనారాయణ, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపిని వీడి టీడీపీలోకి చేరిన 15 కుటుంబాలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం కంబా లపల్లి పంచాయతీ కంబా లపల్లి గ్రామంలో సర్పంచ్ మంజు, మాజీ ఎంపీటీసీ నాగరాజు మరియు మండ౦ల, పంచాయతీ నాయకు లు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ విడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సవితమ్మ, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారు రామాంజనేయులు, ఎం నాగభూషణ, డి నాగభూషణ, సి బాబు, కే రామలింగ, ఎం పోతన్న, జె పెద్దన్న, సి రామలింగ, కే నాగరాజు, ఎం నాగేంద్ర, ఎం నవీన్, జి గంగాధర్, బీరలింగ, సి నాగరాజు, ఎన్ నారాయణ తదితరులు కలరు.

# క్యాన్సర్‌తో వాలంటీర్ మృతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లి లోని సచివాలయం 1 లో పనిచేస్తున్న వాలంటీర్ సుగుణ (32) క్యాన్సర్ తో బాధపడుతు బుధవారం మృతి చెందడం జరిగింది. గత కొంత కాలంగా ఆమె పుట్టపర్తి ఆసుపత్రి లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. అంత్యక్రియల కోసం తోటి వాలంటీర్ బెస్త కళ్యాణి ఆమె భర్త శ్రీనివాసులు రూ.5 వేలు ఆర్థిక సహాయంను కుటుంబ సభ్యులకు అందజేశారు. సచివాలయ సిబ్బంది మృతురాలి కుటుంబ సభ్యులను వైసిపి నేతలు చరణ్ రెడ్డి, వెంకట రత్నం తదితరులు కూడా పరామర్శించారు.

# పోషణ పక్వాడా కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి సెక్టార్ పరిధి లోని బాలసముద్రం, టి .సదుం అంగన్వాడి కేంద్రాలలో బుధవారం నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో నల్లచెరువు ప్రాజెక్ట్ సిడిపిఓ గంగ రత్నమ్మ పాల్గొన్నారు. అనం తరం గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులను సమా వేశం ఏర్పాటు చేశారు. పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్య ముతో పాటు, పిల్లల అభివృద్ధికి తోడ్పడు తుందన్నారు. అనం తరం పోషకాహారం 1000 రోజులు సంర క్షణ పై అందరికీ అవగాహన కల్పిం చారు. మండలంలోని కొక్కంటి, గండోడి వారి పల్లి సెక్టార్ తో పాటు, ఈ తోడు సెక్టార్ లోని దేవలంతాండా, రామ పుకుంట తండా, పెను గుండు తండా, ఏను గుండ తాండ లలో పోషణ పక్వాడ కార్య క్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు సుశీల, అంజనమ్మ, జ్యోతి, పద్మ, నీలమ్మ, అంగనవాడి ఆశ ఆరోగ్య, సచివాల యం సిబ్బంది, గర్భవ తులు, బాలింతలు పాల్గొన్నారు.

# మందకృష్ణను విమర్శించే అర్హత లేదు

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా నిరంతరం కష్టపడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను విమర్శించే నైతిక అర్హత మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావుకు లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ విమర్శించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతి ప్రయోజనాల కోసం ఏపీలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి గెలుపు కోసం వచ్చే ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు పనిచేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారన్నారు. అయితే ఈ విషయంపై కనకరావు మందకృష్ణ కాసుల కోసమే కూటమి గెలుపు కోసం పనిచేయాలని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మంద కృష్ణ తొలినుంచి ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన పోరాట ఫలితంగానే గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ పై కమిషన్ వేయించి ఆర్డినెన్స్ ద్వారా నాలుగు సంవత్సరాలు వర్గీకరణ అమలు కావడంతో 25 ,458 మంది మాదిగలు ఉద్యో గాలు సాధించారని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణపై కూడా సుప్రీంకోర్టు తీర్పు రిజర్వులో ఉందని, త్వరలోనే మాదిగల జీవిత లక్ష్యం నెరవేరను న్నట్లు తెలిపారు. ఎస్సీలకు 32 సంక్షేమ పథకాలు రద్దు చేసినప్పుడు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి మళ్లించినప్పుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా పథకాన్ని జగనన్న విదేశీ ఉన్నత విద్య పథకం పేరుగా మార్చినప్పు డు కనీసం ముఖ్యమంత్రిని ప్రశ్నించలేని అసమర్ధుడు కనకారావు అని ధ్వజమెత్తారు. కనకరావుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న దళితులకు ద్రోహం చేసిన వైసీపీకి రాజీనామా చేసి ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన ప్రధాని మోడీ కూటమికి మద్దతు తెలపాలని దాస్ డిమాండ్ చేశారు. కనకరావు ప్రభుత్వం ఇచ్చే చిల్లర ఖర్చులకు ఆశపడి దళితులకు జాతి ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, మరోసారి మందకృష్ణ మాదిగని విమర్శిస్తే సహించమని హెచ్చరించారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన బిడ్డకు జననం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ ప్రాజెక్టు పెనుకొండ రూరల్ సెక్టార్ నందు మావటూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షవాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథి గా సిడిపిఓ డాక్టర్ జి శాంతలక్ష్మి విచ్చేశారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారం వినియోగించు కోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని పిల్లల లోప పోషణను నివారించవచ్చని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వి.పుష్పలత, అంగన్వాడీ కార్యకర్తలు సుమతి, సాకమ్మ, జయలక్ష్మి అంగన్వాడి హెల్పర్స్, గర్భిణీలు, బాలింతలు, ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సిఐ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన సిఐ సుబ్బారాయుడు తాగునీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సత్యసాయి జిల్లా ఎంపీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు పోలీసు ఆవరణ ంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో దాతల సహకారంతో ప్రజల దాహార్తిని తీర్చడానికి తాగునీటి చలివేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని దాతల సహకారంతో ఆయన సూచించడంతో పట్టణంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సిఐ కోరగా పట్టణానికి చెందిన ముద్దల వెంకటరమణ, ముద్దల బాలాజి ముందుకు రావడంతో తాగునీటి మజ్జిగ కేంద్రాలను సిఐ చేతుల మీదుగా ప్రారంభించారు. వేసవి కాలంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పట్టణ వాసులు సిఐను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# తాగునీటి సమస్యను తీర్చండి

**-కమీషనర్‌కు వినతిపత్రం అందించిన సిపిఎం నాయకులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ 20వ వార్డులలో త్రాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అన్ని వార్డులలో గుక్కెడు నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, గత వారం రోజుల నుండి అన్ని వార్డుల్లో నీళ్లు రాక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. నీళ్లు కోసం ప్రైవేట్ ట్యాంకర్ ను ఆశ్రయిస్తున్నారు. వారు ప్రజల దగ్గర నిలువు దోపిడీ చేస్తూ డబ్బులు దండుకునే పరిస్థితి ఉంది గొల్లపల్లి రిజర్వ్ నీళ్లు పుష్కలంగా ఉంటాయని, నీళ్లు లేకుంటే సమస్య కానీ నీళ్లు ఉన్నప్పటికీ కూడా అధికారులు ప్రజల అవస్థలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కమిషనర్ స్పందించి వెంటనే ప్రజలకు త్రాగునీళ్లు అందించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిప్పన్న, బాబావలి, ఫక్రుద్దీన్, వెంకటరాముడు, తిప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుంచి టీడీపీలో చేరిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం లోని తుంగోడు పంచాయతీ కు చెందిన పలువురు వైసీపీ నాయకులు బుధవారం టీడీపీ అభ్యర్థి సవితమ్మ సమక్షంలో టీడీపీ లోకి చేరడం జరిగింది. రామిరెడ్డి, అనీల్ యాదవ్, కొలిం పల్లి వేణుల ఆధ్వర్యంలో దాదాపు 40 కుటుంబాలు వైసిపి నుంచి టీడీపీ లోకి వచ్చారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేయాలని తాను అన్ని విధాలా అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రమణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.వి అంజినేయులు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ వారోత్సవాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యర్రగుంటపల్లి లో అంగన్వాడీ సూపర్వై జర్ రఫీ మున్నిషా ఆధ్వర్యంలో బుధ వారం పోషణపక్వాడ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లా డుతూ పోషక ఆహారం తీసుకోని మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపా లన్నారు. గర్భిణీలకు, చిన్న పిల్లలకు పౌష్టి కాహారం అందించ డంలో అంగన్వాడీ కేంద్రాలు ముందు వరుసలో వుంటాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు గాయత్రి, ధనమ్మ, షహీదా, రోజా, కుళ్లాయమ్మ, లక్ష్మిదేవి, వేమనా, రాయణమ్మ, మహిళా పోలీస్ సోగైరా భాను, రాధారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం మండల తహసిల్దార్ సరస్వతి పరీక్షా కేంద్రా లను పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ బాలు ర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికో ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న కేంద్రా లను ఆమె పరిశీలిం చారు. విద్యార్థుల ఏకాగ్రతకు ఎటువంటి భంగం కలగకుండా, వారు ఎటువంటి ఆందోళనలకు గురికా కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే త్రాగునీరు, వైద్య సదుపాయాలు సక్ర మంగా ఏర్పాటు చేయాలని పరీక్ష నిర్వాహకులకు ఆమె సూచించారు. కార్య క్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు

కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మాజీ నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్,నాయిబ్రాహ్మణ సేవాసంఘం సీనియర్ నాయకులు గుంటు పల్లి నాగేశ్వ రరావు నాయకులు చిత్రప టానికి పూలమాల వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సంద ర్భంగా సంఘం నాయ ఆయన చేసిన సేవలను కొనియా డారు. ఈ కార్యక్ర మంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు రమణ, వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు జి ఈశ్వరయ్య, దేవస్థా నం మాజీ డైరెక్టర్ ఆర్ నాగరాజు, బీసీ మహాజన సమితి అధ్యక్షులు కె.ఆర్ హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి ముని కుమార్, ఉపాధ్యక్షులు ఇండ్లూరి కృష్ణ, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శివకు మార్, సాధికారిక కమిటీ జిల్లానాయ కులు శ్రీరాములు, సవిత సమాజ ప్రచార కార్యదర్శి నరేష్, డోలు రమణ, సంఘం నాయకుడు గణేష్, వీర విగ్నేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, బాలయ్యలను ఓడించేది.. మంత్రి పెద్దిరెడ్డే..

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి




కదిరి, మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును, బాలకృష్ణను ఓటమి పాలు చేసేది మంత్రి పెద్దే రెడ్డి అని, నీ రెడ్ బుక్కు ముంబైలో చెల్లుతుందంటూ మాజీ మంత్రి నారా లోకేష్ పై వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి విమర్శించారు. బుధవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో కొందరు టిడిపి నాయకులు గత మూడు నెలల నుండి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 80% హంద్రీనీవా పనులను పూర్తి చేశారని, చంద్రబాబు ఒక శాతం కూడా పనులు చేయలేదని ఆరోపించారు. శ్రీశైలం డ్యామ్ నుంచి కుప్పా నికి నీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొలిమి జిలాన్, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి : ఎస్సై



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న పార్ల మెంటు, శాసన సభ ఎన్నికలు ప్రశాం తంగా నిర్వహిం చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రతి ఓటరు నిర్భయంగా తమ ఊహకు వినియో గించుకోవడానికి పోలీ సులు తగు చర్యలు చేపడతారని బుధ వారం మండల పరిధి లోని నాగారెడ్డిపల్లిలో నిర్వహించిన ప్రజా సమావేశంలో పట్నం ఎస్ ఐ నరసింహుడు పేర్కొన్నారు. గ్రామా లలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలకు తావివ్వ కుండా, కక్షలు ప్రతీ కారాలకు చోటు ఇవ్వ కుండా అందరూ ప్రశాంతంగా ఐక్యంగా ఎన్ని కల ప్రక్రియలో పాల్గొ నాలన్నారు. ఎన్నికల సమయంలో అల్లరి మూకలు గొడవలకు పాల్పడినా, ఎన్నికల విధులకు ఆటంకం కల్పించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీతోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం : మాజీ మంత్రి పల్లె



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ద్వారానే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ లోని పుట్టపర్తి, కొత్తచెరువు మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో సమావేశమై తమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేశామన్నారు. షాది మహల్ నిర్మాణం, దుల్హన్ ,రంజాన్ తోఫా,శ్మశాన వాటిక తో పాటు అనేక పథకాలు పెద్ద ఎత్తున ఇవ్వడం జరిగిందని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలుగుదేశం హయాంలో నిర్మించినటువంటి షాది మహల్స్ ను నిర్వీర్యం చేశారన్నారు. మైనార్టీలకు చెందిన షాది ఖానా, మసీదుల మరమ్మత్తుల కోసం ఇచ్చిన నిధులను ఖర్చు చేయకుండా ప్రాజెక్టులను అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. టీడీపీ అధికారం వచ్చిన వెంటనే వీటిని పూర్తి చేస్తామన్నారు. ముస్లిం మైనార్టీలకు శ్మశాన వాటిక నిర్మాణం కొరకు ఐదు ఎకరాలు స్థలాన్ని కూడా కేటాయిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జామ్యా మసీద్ ముత్తు వల్లి మెహబూబ్ భాష, తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, కొత్తచెరువు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, పుట్టపర్తి జనసేన నాయకులు అబ్దుల్, మాజీ ముత్తువల్లీలు, ఖాదర్బాషా, కొత్తచెరువు మౌలా సాహెబ్ నబి రసూల్ , అలీషా , మత పెద్దలు ముస్లిం మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు టిడిపిలో చేరితే వలసల పర్వమా?

### - టిడిపి అసత్య ప్రచారాలను తిప్పి కొట్టండి - వైసిపి నాయకులు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్** : తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీలో ఉంటూ మళ్లీ కొత్తగా పార్టీలో చేరడం టిడిపిలోకి వలసల పర్వమా అంటూ వైసీపీ నాయకులు విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలలో 98 శాతం నెరవేర్చా రని పేర్కొన్నారు. గత రెండు రోజులుగా సోష ల్ మీడియాలో అసత్యాలను ప్రచారం చేస్తున్నారని తిప్పి కొట్టాలని పేర్కొన్నారు. గాండ్లపెంట మండలం లో ఏ సర్పంచ్ కూడా పార్టీ మారడం లేదని నాయకులు తెలిపారు. సమావేశంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, రాష్ట్ర బీసీ కార్పొ రేషన్ డైరెక్టర్ జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్,ఐ ప్యాక్ మండల ఇన్చార్జ్ జీవన్ రెడ్డి,మండల జెసిఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,సింగిల్ విండో అధ్యక్షుడు ఎస్పీ హైదర్వలి,పార్లమెంట్ మైనారిటీ సెల్ ఉపా ధ్యక్షుడు బావుద్దీన్, మండల ఆర్బికె చైర్మన్ శంకర్ నాయుడు, సర్పంచులు రహం తుల్లా, నాగభూషణ్ రెడ్డి, చలపతి, ఉత్తన్న, ఆంజనేయులు, వెంకటరమణ నాయక్, ఎంపీటీసీ ఇక్బాల్, కమర్జహాన్, గంగో జమ్మ, క్రిష్ణారెడ్డి, రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాబు సారథ్యంలో పొత్తుల పార్టీయే రాజ్యాధికారం చేపట్టబోతుంది

### - కూటమిల పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్



మడకశిర, మేజర్ న్యూస్ : టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు సారథ్యంలో పొత్తుల పార్టీయే రాష్ట్రంలో రాజ్యాధికారం చేపట్టబోతోందని అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారం ప్రారంభో త్సవంను పురస్కరిం చుకొని బుధవారం మండల పరిధిలోని చంద్రకచర్ల గ్రామం లో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆయన తండ్రి మాజీ ఎమ్మెల్యే ఈ రన్నలు ఉమ్మడి పార్టీల శ్రేణులతో కూడి ప్రత్యేక పూజలు చేయించి ప్రచారా నికి శ్రీకారం చుట్టారు. ప్రాచారంకు తొలుత చంద్రక చర్ల పంచాయితికి చెందిన గిరిపుత్రిణిలు, పలువురు నారీమణులు సాంప్రదాయ బద్దంగా నేతలకు హారతులు అచ్చి, వారు చేసిన కోలాటా ల నృత్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా అభ్యర్థి డాక్టరు సునీల్ గ్రామాల్లో ప్రతి గడప గడపకు వెళ్ళి కుటుం బ సభ్యుడిలా పలకరిస్తూ ఎన్నికల మ్యానిఫెస్టో కరప త్రాలను ప్రతి కుటుంబ సభ్యు డికి అందిస్తు, ఓటును అభ్యర్థిస్తూ పొత్తుల పార్టీ అధికారం చేపట్టిన మరుక్షణమే రాష్ట్రాభి వృద్ధికి, ప్రజలకు, యువతకు, నారీ మణులకు, అన్నదాతాలకు అందించబోనున్న సంక్షేమ పథకాలను వివరిస్తు ఇంటిల్లి పాది ఆర్థిక స్వాలంబ దిశలో పయనింప చేసే విధంగా బాటలు వేయనున్నాయని వివరించు కుంటూ ముందు కు సాగారు. తొలి రోజు ప్రచారం మరువపల్లి, ఎగువ, దిగువ అచ్చంపల్లులు, కొత్తలం గ్రామాల్లో నేతలు చేపట్టారు. ప్రచారంలో రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికారిక కన్వీనర్ పాండు రంగప్ప లతో పాటు ఉమ్మడి పార్టీలకు చెందిన శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు పార్టీని వీడి టిడిపి కండువా కప్పుకున్నారు.

## అందరికీ సమానంగా అవకాశం ఇవ్వాలి..

### - మదరసా కాంప్లెక్స్ వ్యాపారస్తుల విజ్ఞప్తి..

**కదిరి టౌన్, మేజర్ న్యూస్** :పట్టణంలోని ఫుర కానియ మదరసా కాంప్లెక్స్ లో ఉన్న వివిధ రకాల వ్యాపారస్తులందరికీ ఒకే రకమైన న్యాయం జరగాలని, కాంప్లెక్స్‌లో అద్దెల కుంటున్న వ్యాపా రస్తులు విజ్ఞప్తి చేస్తు న్నారు. మదరస కమిటీ సభ్యులు కొందరు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా నిబంధనలు విధిస్తూ ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారని, కొందరు వ్యాపారస్తులు తమ ఆవేదనను విలేకరుల ఎదుట వ్యక్తం చేశారు. ఫుర కానియ మదరసా కాంప్లెక్స్ లో కమిటీ సభ్యులు గదులను అద్దెలకు ఇచ్చే సమయంలో కొన్ని నియమ నిబంధనలతో ఇస్తారని వ్యాపారస్తులు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం మదరసా కమిటీ లోని కొందరు సభ్యులు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తూ కాంప్లెక్స్ అద్దె గదులపై రాజకీయ రంగును పులుము తూ కొందరు వ్యాపారస్తులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మదరసా కాంప్లెక్స్‌లో కొందరు చాలాకాలంగా అద్దెలు చెల్లించలేదని అలాంటి వారిని వది లేసి ఆర్థికంగా చితికిపోయిన వారి పట్ల ఏకపక్ష ధోరణితో వ్యవహ రించి మరింత దారుణంగా ప్రవర్తించడం ఎంతవ సబబని అన్నారు. కార్య క్రమంలో ఫుర కానియ మదరసా కాంప్లెక్స్‌లోని బాధిత వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# వైభవంగా ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ధ్వజారోహణ

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవా లలో భాగంగా రెండో రోజు బుధవారం ఆలయంలో అర్చకులు ధ్వజారోహ ణం పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే ఆలయంలో నిత్య కైంకర్యాలు, యాగశాల ప్రవేశం, వస్తు పూజ, వస్తు హోమం, ఆలయ శుద్ధి గరుడ అంగహోమం, గరుడ పట ప్రతిష్ట హోమాలు నిర్వహిం చారు. శ్రీవారి ఆలయ మండపం నందు స్వామివారికి సుగంధ పుష్పాలు అలంకరణ గావించారు. స్వామివారి దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. స్వామి వారికి విశేష కంకణ పూజ, ఉత్సవాల నిర్విఘ్నంగా పూర్తి కావడానికి ఎలాంటి విఘ్నలు కలగకుండా భూ సమేతంగా శ్రీవారికి, దేవతలకు, ద్వార పాలకులకు విశేష పవిత్ర కంకణ ధారణ ను ఆలయ ప్రధానార్చకులు ఏవి నరసింహ ఆచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధి లోని కుమ్మర వాండ్ల పల్లిలో బుధవారం సాయంత్రం వేమల వారి ఖైరుల్ మస్తాన్ మజీదు కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన ఇఫ్తార్ విందుకు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం సంద ర్భంగా ఈరోజు 5పూటల ప్రార్థనలు చేయడంతో పాటు రోజంతా ఉపవాస దీక్షలో ఉన్న మైనారిటీ సోదరులు సాయంత్రం ఆరున్నర గంటలకు దీక్షలు విరమించారు. ఉపవాస దీక్షల విర మించిన అనంతరం మసీదులో నిర్వహిం చిన రోజువారి ప్రార్థన లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి నాయకులు పరికి సాధిక్ భాష, మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.



జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం

## అవినీతి అధికారిని కర్నూల్ కోర్టుకు

# తరలించిన ఏసీబీ అధికారులు

### - సబ్ రిజిస్ట్రార్ దామోదర్ నుండి 2.90 లక్షలు స్వాధీనం

**మడకశిర మేజర్ న్యూస్ :** లంచానికి రుచి మరిగి రైతు హనుమంత రెడ్డి నుండి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా పట్టు బడ్డ సబ్ రిజిస్టర్ దామోదర్ ను అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం కర్నూల్ కోర్టుకు తరలించారు. మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో ఎసిబి అధికారులు దాడి చేసి లంచం తీసుకుందుగా సబ్ రిజిస్టర్ దామోదర్ ను పట్టుకున్నారు. గంతలపల్లి కి చెందిన రైతు హనుమంత రెడ్డి తన పొలం 6..36 ఎకరాల అసైన్డ్ భూమిని రిజిస్టర్ చేయించుకోవడానికి 2. 50 లక్షల లంచం ను రైటర్ షమీవుల ద్వారా రిజిస్టర్ దామోదర్ కు చేరవేడంతో ఏసీబీ అధికారులు పట్టుకొని వారిద్దరిని ఏసీబీ అధికారుల అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బుధవారం ఉదయం వరకు సోదా, రికార్డు పరిశీలిస్తున్న అదనంగా కార్యాలయంలో 40వేల రూపాయలు దొరికినట్లు తెలిసింది. ఇదిలా వుండగా తొలుత రైతు హనుమంత రెడ్డి సబ్ రిజిస్టర్ దామోదర్ ను సంప్రదించి పొలం రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించిన నేపథ్యంలో భారీ స్థాయిలో డబ్బు డిమాండ్ చేశారు. అంత నగదు చెల్లించేందుకు సహసించక నిస్సహా స్థితిలో హనుమంత్ రెడ్డి ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడం అధికారులు పథకం ప్రకారం వల పన్ని అవినీతి అధికారి ని ని మంగళవారం రాత్రి డీఎస్ పి వెంకటాద్రి పట్టుకోవడం జరిగిపోయింది. కార్యాలయం, స్థానికంగా ఆయన నివాసాన్ని పూర్తి తనిఖీ, పరిశీలానంతరం బుధవారం ఉదయం కర్నూల్ కోర్టుకు తరలించారు.



# వివక్షత లేకుండా సంక్షేమం

### - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

**ముదిగుబ్బ,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల సమగ్ర అభి వృద్ధి ధ్యేయంగా గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో వివక్షత లేకుండా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను, అన్ని వర్గాలకి సమన్యాయం అందిస్తున్న ఘనత వైకాపాదే అని బుధవారం మండల పరిధి లోని నల్లచెర్లపల్లి గ్రామంలో నిర్వహిం చిన ప్రచార కార్యక్ర మంలో కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరా లుగా ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. అర్హులకు ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అని తెలుసు కున్నారు. మహిళ లను, వృద్ధులను, అనారోగ్యాల భారీన పడిన వారిని ఆప్యా యంగా పలకరించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసు కున్నారు. నవరత్నాల పథకాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, గ్రామంలో లబ్ధి పొందిన వారి వివరా లను ఎమ్మెల్యే ఈ సందర్భంగా వివరిం చారు, గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి లబ్ధిదారులు అనేగా ఇబ్బందులు ఎదుర్కొ నే వారని, ప్రస్తుత ప్రభుత్వంలో ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సచివాలయాల ద్వారా లబ్ధిదారుల ఎంపిక, సంక్షేమ పథకాల పంపిణీ. స్థానికంగానే నిర్వహించడం జరు గుతోందన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు లభించాలన్న జరగనున్న ఎన్నికలలో వైకాపాకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వైకాపా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరు నారాయణరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, గ్రామ సచివాలయాల కార్యదర్శులు భాస్కర్, రంజిత్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీవారి హంస వాహనం..

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి హంస వాహనం పై భక్తులకు స్వామి వారు దర్శనమి వ్వనున్నారు. ఈ కార్యక్ర మానికి ఉభయ దారులుగా తోటం శెట్టి రాజగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించనున్నట్లు ఆల య ప్రధాన అర్చకులు ఏవి నరసింహచార్యులు, ఆలయ శ్రీనివాసరెడ్డి లు తెలిపారు.



# జిల్లాలో ఇద్దరు ఉపాధ్యాయుల సస్పెన్షన్

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ఉపాధ్యాయులు రాజకీయ కార్యకలాపాలలో పాల్గొన్నారని పేర్కొంటూ జిల్లా విద్యాశాఖ అధికారులు ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారు. పుట్టపర్తి రూరల్ మండలంలోని కంబాలపర్తి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న రామాంజనేయులు, కదిరి ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జె శివప్ర సాద్ లు ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాజకీయ కార్యకలా పాలలో పాల్గొన్నారని, నిబంధనలను ఉల్లంఘించినం దుకు సస్పెండ్ చేస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

# ఇంగ్లీష్ పరీక్షకు 1743 మంది విద్యార్థులు గైర్హాజరు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పరిధిలోని 142 పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల్లో బుధవారం ఇంగ్లీష్ పరీక్షకు 32209 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 30466 మంది హాజరు కావడంతో 1743 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షల్లో 2548 మంది విద్యార్థుల్లకు 2351 మంది విద్యార్థులు హాజరు కాగా 197 మంది విద్యార్థులు గైర్హాజర య్యారన్నారు. ఓపెన్ స్కూల్ 10వ తరగతిలో 856 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 781 మంది హాజరు కాగా 75 మంది గైర్హాజరయ్యారు. ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సాయంత్రం సాధారణ ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఈనెల 16వ తేదీన సార్వత్రిక ఎన్నికలు – 2024 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. నామినేషన్లకు తుది గడువు ఏప్రిల్ 25వ తేదీ వరకు ఉంటుందని, నామినేషన్ల స్క్రుటిని ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుందని, అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంటుందని, మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగియనుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలింగ్ జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. నామినేషన్ స్వీకరణకు పది రోజుల ముందు వరకు ఫామ్–6 దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, కొత్తగా ఓటు హక్కు నమోదు అవుతున్న వారు, ఎక్కడా ఓటు లేని వారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ –7 కు సంబంధించి ఏవైనా తొలగింపులు చేయాలంటే సీఈవో కార్యాలయానికి పంపించి అనుమతి తీసుకున్న తర్వాతే తొలగింపులు చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఈనెల 19వ తేదీ నాటికి 19,98,841 మంది ఓటర్లు ఉన్నారని, ఫామ్–6 దరఖాస్తుల పరిశీలన అనంతరం ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై నెలరోజులపాటు యాక్షన్ ప్లాన్ ఇవ్వడం జరిగిందని, ఓటు హక్కు వినియోగించుకోవడం, ఓటు నమోదైన వారు నిష్పక్షపాతంగా ఓటు వేయడంపై అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 23 సహాయక పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 2,236కి పోలింగ్ కేంద్రాలు చేరుకున్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు తాగునీరు, మెడికల్ సౌకర్యం, ర్యాంప్, లైట్స్, ఫ్యాన్స్, తదితర అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. గత ఎన్నికల్లో 90 శాతం కన్నా ఎక్కువగా ఓటింగ్ జరిగిన, మైనస్ 10 శాతం కన్నా తక్కువగా పోలింగ్ జరిగిన, లా అండ్ ఆర్డర్ సమ స్యలు లాంటి అంశా లను పరిగణలోకి తీసుకొని జిల్లాలో 1,032 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని వివరించారు. ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్ లను అనంతపురం నగరం లోని జేఎన్టీయూలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఏప్రిల్ 12వ తేదీన ఈవీఎం మొదటి రాండమైజేషన్, మే ఒకటో తేదీన ఈవీఎం రెండవ రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి పోలింగ్ పర్సనల్ కు శిక్షణ కార్యక్రమాలు ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి 10వ తేదీ లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఎక్కడ వాలంటీర్లు రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనకుండా రాజకీయ పార్టీల నాయకులు తెలియజేయాలని, ఎక్కడైనా వాలంటీర్లు పాల్గొంటే తమ దృష్టికి తీసుకురావాలని, వారిపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఏ ఫిర్యాదులు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1950, జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఫోన్ నెంబర్లు 08554-231722, 08554-231922, 08554-232922 లకు తెలపవచ్చు :

జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి వచ్చిందని, ఏ ఫిర్యాదులు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 1950, జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఫోన్ నెంబర్లు 08554-231722, 08554-231922, 08554-232922 లకు తెలపవచ్చని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. ఎన్నికల కోడ్ ఎక్కడైనా ఉల్లంఘించినట్లు అనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో 32 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా చెక్ పోస్ట్ లలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామన్నారు. ఎఫ్.ఎస్.టి టీములు క్షేత్రస్థాయిలో తిరుగుతున్నారని, వారు ఎక్కడికి వెళ్తున్నారు అనేది ట్రాక్ చేయడం జరుగుతోందని, ఎన్నికల కోడ్ కి సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సీ–విజిల్ యాప్ ను బలోపేతం చేశామని, సీ–విజిల్ యాప్ నుంచి వచ్చిన ఫిర్యాదులు 100 నిమిషాలలోపు పరిష్కరించడం జరుగుతోందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు క్యాంపెయిన్, ర్యాలీకి సంబంధించి, వెహికల్, లౌడ్ స్పీకర్, స్కూల్ గ్రౌండ్, ఫ్లాగ్స్, బైక్ ర్యాలీకి సంబంధించి అనుమతి కోసం సువిధ యాప్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి పోలింగ్ కేంద్రానికి రాలేని, మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతోందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హోం ఓటింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది. ఓటు హక్కు కలిగిన యువత పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొనేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎన్నికలకు సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్ కుమార్, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎంఎండి.ఇమామ్, సిపిఎం ప్రతినిధి బాల రంగయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్.రమేష్ నాయుడు, బీఎస్పీ అంజయ్య పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..

నల్లమాడ, మేజర్ న్యూస్ : మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలతో మండలం ఎన్ .బడవాండ్లపల్లికి చెందిన తెలుగుదేశం నాయకుడు మంక ముతక విశ్వనాథ మాతృమూర్తి వెంకట లక్ష్మమ్మ మంగళ న్నవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి రఘునాథ్ రెడ్డి పల్లె దృష్టికి తీసుకె ళ్లడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంకటలక్ష్మమ్మ కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు మైలే శంకర్, డాక్టర్ నాగ భూషణ్ నాయుడు, సలాం ఖాన్ పఠాన్, సి రాజారెడ్డి, సంపంగి గంగరాజు, పఠాన్ బాబావలీ, కె. నర్సిం హులు, రషీద్ ఖాన్, నరసింహులు, ఆటో బాషా, కనుము క్కల నరసింహులు తెలు గుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న వాలంటీర్లపై చర్యలు తీసుకోండి

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్:** ఎన్నికల ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటున్న వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నికల అధికారి మరియు ఆర్డీవో భాగ్యరేఖకు వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం ఓ డి సి మండలంలో టీ కుంట్లపల్లి గ్రామంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ రెడ్డితో పాటు గ్రామ వాలంటీర్లు అయిన 1) నర్సింహులు 2) కొమ్ము ఆదెప్ప 3)వై.సుబ్బరావు 4) ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ వీరందరూ ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారంలో పాల్గొని చట్టాన్ని ఉల్లంఘించారన్నారు. అలాగే వైసీపీ శ్రీధర్ రెడ్డి ఇంటి ముందు మా నమ్మకం నువ్వే జగన్ అని బోర్డు ఇంతవరకు తొలగించలేదని వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మనోహర్ మాల, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు వైవీ మురళీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల ఓట్లు కావాలి.. యాదవులకు సీట్లొద్దా?

**– శ్రీ సత్య సాయి జిల్లా యాదవ సంఘం నాయకులు వరప్రసాద్ యాదవ్**

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్: యాదవులని మోసం చేస్తున్న రాజకీయ పార్టీలు ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా యాదవ సంఘం నాయకులు వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఓట్లు కావాలి సీట్లొద్దా, అసెంబ్లీలో యాదవుల గొంతుక నొక్కేస్తున్న ప్రధాన రాజకీయ పార్టీ నాయకులు 175 నియోజకవర్గాల్లోన యాదవ సామాజిక వర్గం నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ సందర్భంగా వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ టీడీపీ చేతిలో బలిపసువులైన యాదవులు. మస్తాన్ యాదవ్, ముద్రబోయిన వెంకటేశ్వరావు, నూకసాని బాలాజీ,గుండుమల తిప్పేస్వామి కొండయ్య, శంకర యాదవ్,వెంకటశివుడు సుమారు పది మందినిపార్టీని కష్టకాలంలో వాడుకోని టీడీపీ కార్యకలాపాలలో ఆర్థికంగా ఖర్చుపెట్టించి టికెట్స్ ఇవ్వకుండా నమ్మకద్రోహం చేసిన టీడీపీ యాదవులను వంచనకు గురించేసింది. టీడీపీ యాదవులను వాడుకొని వదిలేసింది. ఆలాగే వైసీపీ కూడా యాదవులను వాడుకొని వదిలేసింది. యాదవులలో పెద్దనాయకులను వైసీపీ కూడా దారుణంగా బలిచేసింది. కాబట్టి ఈరెండు పార్టీలను యాదవులు బాయకాట్ చేయాలి. జాతి ద్రోహుల పార్టీలకు బుద్ధి చెప్పుదాన్నారు.

